

హైదరాబాద్ వార్త


# క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**అప్జల్‌గంజ్, జనవరి 4(ప్రభాతవార్త):** తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహించే క్రీడా పోటిలను తెలంగాణ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, జిల్లా అద్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీతో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పని వత్తిడితో పనులను నిర్వహించే ఉద్యోగులు క్రీడ పోటిలు మాన సిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతియేటా ఉద్యోగులకు క్రీడాపోటిలను నిర్వహించడం సంతోషదాయకన్నారు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ నాల్గవ తేది నుంచి 9వ తేది వరకు నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. 10వ తేది నుండి 11వ తేది వరకు లాల్ బహుదూర్‌స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్, కె.శ్రీనివాస్, ముకీంఖురేషీ, అసదుద్దీన్‌హుస్సేనీ, మహమ్మద్ వహిద్, ముస్తాఫాషరీఫ్ పాల్గొన్నారు.



# పదిలోనే పబ్‌వైపు...

- -విద్యార్థి దశలోనే మద్యానికి బానిస
- -పబ్‌లకు వెళ్ళేవారిలో మైనర్లే అధికం
- -తల్లిదండ్రులు మేల్కొనపోతే పెనుప్రమాదమే..

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** మద్యం మత్తులో బాల్యం చితికిపోతుంది.. కేవలం యువకులు, ఆపైబడిన వయసున్న వారే మద్యానికి బానిసలయ్యారనే పరిస్థితులు నేడు మారిపోయాయి. మందు తాగడం ఓ హాబీగా తయారైంది. ఇద్దరుకలిస్తే సిగరేట్.. నలుగురు కలిస్తే మందు అన్నట్లు ఉంది ప్రస్తుత పరిస్థితి. అయితే ఈవ్యసనమనే జాడ్యం పాఠశాలవిద్యార్థులకు కూడా అంటుకోవడమే ప్రస్తుతం నగరాన్ని వణికింపజేస్తున్న పరిణామం. విదేశీ అలవాట్లును ఒకరిని చూసి మరోకరు నేరు్చకుంటున్నారు. పాశ్చాత్త దేశాల సంప్రదాయాలు చాలా వరకు మనదేశ యువతను పెడదారి పట్టిస్తున్నాయన డంలో ఎటువంటి సందేహం లేదు.

**విద్యార్థిదశలోనే పబ్‌ల వెంట....**

చక్కగా చదువుకోవాల్సిన వయస్సులో కాక్‌టెయిల్ రుచి చూస్తూ పబ్‌ల వెంట తిరుగుతున్నారు మైనర్లు. ఈసంస్కృతి నగరాల్లో విపరీతంగా పెరిగిపోయింది. తల్లిదండ్రులు తమ పనుల్లో బిజీగా ఉండటం, పిల్లలు అడిగినంతా పాకెట్‌మనీ ఇవ్వడం, వారుఎప్పుడు ఇంటికి వస్తున్నారో..ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకునే పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేకపోడంతో ఈపరిస్థితి నెలకొంటుంది. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపినప్పుడు ఓపబ్‌లో సగానికిపైగా మైనర్లు అక్కడి నుండి పారిపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ముంబై, బెంగళూర్, హైదరాబాద్ సిటీల్లో బాలుడి చేతిలో బీరుబాటిళ్ళు కామన్ అయిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. బీరు బాటిళ్ళు పట్టుకునే టీనేజర్ల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేసోంది. ఇక న్యూఇయర్, బర్త్‌డే పార్టీలు వస్తే చాలు ఆరోజు డబుల్ ధమాఖానే అంటున్నారు టీనేజర్లు. మరింత ఆందోళన కలిగించే ఆంశం ఏమిటంటే ..అబ్బాయిలే కాదు అమ్మాయిలు కూడా మద్యం సేవించడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ( డబ్ల్యు హెచ్‌ఓ) లెక్కల ప్రకారం దేశంలో 15ఏళ్ల వయస్సు 70శాతం మంది బాలబాలికలు ఇప్పటికే లిక్కర్ టేస్ట్ చూశారని చెబుతుంది. గడిచిన 20సంవత్సరాల్లో ఇండియాలో మద్యం వినియోగం 55శాతం పెరిగిందని తెలిపింది. లిక్కర్ టేస్ట్ చూసే వయస్సుకూడా తగ్గిందని పారిస్‌కు చెందిన ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ నివేదిక స్పష్టం చేస్తోంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూర్, చెన్నై, ముంబై, గోవా, ఛండీఘర్, ఢిల్లీ లలో 14ఏళ్ల దాటిన చిన్నారులు ఆల్కహాల్ రుచి సూస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎక్కువగా బాలురు ఉన్నారని తెలిపారు. ఈపిల్లలు ఎప్పుడెప్పుడు మందు కొట్టేది కూడా తెలియజేశారు. చిరాగ్గా ఉన్నప్పుడు, అప్‌సెట్ అయినప్పుడు మందు కొడతారని 52శాతం టీనేజర్లు ఓపెన్‌గానే చెప్పేసు్న్నట్లు నివేదికలో వెల్లడించారు. 2శాతం మంది అయితే ఏపనిలేక బోర్ కొట్టినప్పుడు తాగుతున్నట్లు నివేదికలో వెళ్లడైంది. అన్నింటికంటే డేంజర్ విషయం ఏంటంటే కేవలం కిక్‌కోసమే 47శాతం టీనేజర్లు మందు కొడుతున్నట్లు సమాచారం. డబ్బులు ఎలా అని అడిగితే పాకెట్‌మనీ అని చెబుతున్నారు. ఒక న్యూఇయర్, బర్త్‌డే పార్టీకే ఒక్కో టీనేజర్ రూ.2వేల నుండి 10వేల రూపాయల ఖర్చు చేస్తున్నట్లు సర్వేలో స్పష్టం అయ్యింది. చిన్న వయస్సులో మద్యం తాగటం వల్ల మెదడు పనితీరు, అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని డాక్టర్లు చెబుతూన్నారు.

**తల్లిదండ్రుల నిర్లక్ష్యమే పిల్లలకు శాపం...**

మద్యానికి బానిసయ్యే బానిసయ్యే వారిలో ఇంటికి దూరంగా..ఒంటరిగా ఉంటూ దూర ప్రాంతాల్లో చదువుకునేవారు కొందరైతే... తల్లి దండ్రల వద్ద ఉండి కూడా పెడదారి పడుతున్నవారు మరి కొందరు.. పాశ్చాత్య దేశాల్లో చదువుకొని భిన్న సంస్కృతుల్లో పెరుగుతుండటంతో యువతుల్లో సైతం మద్యపానం, ధూమపానం పట్ల గతంలో ఉన్న కట్టుబాట్లు సడలుతున్నాయి. విదేశాలు ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది యువతీ, యువకులు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. లక్షలాది మంది తెలుగు యువతీయువకులు మద్రాస్, బెంగళూర్, ముంబాయి, పూణే వంటి నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంటికి దూరంగా ఉంటూ హాస్టళ్లలో ఉంటున్నారు. అమ్మానాన్నలకు, ఇరుగుపొరుగు వారికి ఎవరికీ తెలుస్తుందేమోనన్న భయం లేకపోవడంతో వాటికి ఆకర్షితులైన కొంత మంది అమ్మాయిలుకూడా వాటిని రుచి చూస్తున్నారు. మరికొందరు వీకెండ్ పార్టీలకు వెళ్ళినప్పుడు స్నేహితుల ఒత్తిడి మేరకు మద్యానికి అలవాటు పడుతున్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండటం దిగులు, పనివత్తిడి నుండి ఉపశమనం పొందటానికే మద్యపానానికి అలవాటు పడుతున్నట్లు మానసిక వైద్య నిపుణులు తెలుపుతున్నారు.

# మీ జాగాల్లో మీరు ఇళ్లు వేసుకోండి... మీకు రక్షణగా మేముంటాం

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ భరోసా



ప్రకాష్‌నగర్ బస్తీని సందర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ.

**బేగంపేట జనవరి 4, ప్రభాతవార్త :** మీ జాగాల్లో మీరు ఇళ్లు వేసుకోండి. మీకు రక్షణగా మేముంటాం అంటూ బేగంపేట ప్రకాష్ నగర్ ఎక్స్‌టెన్షన్ వాసులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ భరోసానిచ్చారు. రౌడీలు, భూ కబ్జాదారులు, గ్యాంగ్‌స్టర్లకు భయపడొద్దని మీకు సీపీఐ పార్టీ తరుపున తాము అండగా నిలుస్తామని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులు దౌర్జన్యం చేస్తూ తమ ఇళ్లను కూల్చివేశారని ఆరోపిస్తూ బస్తీవాసులు ప్రజాభవన్‌కు వెళ్లి ప్రజా వాణీలో ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు తెల్సిందే. ఈ సంఘటనపై నారాయణతో పాటు సీపీఐ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ టీ నర్సింహా, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, సీపీఐ సనత్‌నగర్ నియోజకవర్గం కార్యదర్శి మహ్మద్ సలీంఖాన్ లతో కల్సి గురువారం బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ బస్తీని సందర్శించారు. వారు బాధితులతో మాట్లాడి వివరాలు తెల్సుకున్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ నగరం నడిబొడ్డున బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ లో గడచిన 20,30సంవత్సరాలుగ పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని, వారి ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇళ్లు కూల్చివేసిన వారి పైన క్రిమినల్ కేసులు పెట్టి తక్షణమే అరెస్ట్ చేయాలని నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పేదల ఇళ్లను కూల్చే హక్కు ఎవరిచ్చారని, స్థలం తమదైతే న్యాయస్థానం నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవాలి గానీ రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయడం లా అండ్ ఆర్డర్ ను వారు తమ చేతుల్లోకి తీసుకోవడం చూస్తుంటే ,ప్రజాస్వామ్యం ఉందా లేదా అన్న అనుమానం కలుగుతుందన్నారు. పేదలు ముఖ్యంగా చుడవా పల్లీ అమ్ముకుంటూ పొట్ట పోషించుకునేవారు, కూలీలు, ఇళ్లలో పాచి పనులు చేసుకుంటూ పొట్ట పోషించుకునే వారే ఈ ప్రాంతంలో ఎక్కువగా నివసిస్తున్నారని, వారిపై రౌడీయిజాన్ని తాము సహించబోమన్నారు. ఎవరి స్థలాల్లో వారు ధైర్యంగా తిరిగి ఇళ్లు వేసుకోవాలని, తాము అండగా నిలబడతామని నారాయణ స్థానికులకు హామీ ఇచ్చారు. బయటి వ్యక్తులు ఎవరైనా వచ్చి బెదిరిస్తే వారిని పట్టుకుని చెట్టుకు కట్టేసి తమకు సమాచారం అందించాలని సూచించారు. గతంలో కే సీ ఆర్ ప్రభుత్వం రౌడీలకు సహకరించిందని, ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అలా చేస్తుందని అనుకోవడం లేదన్నారు. బస్తీ వాసుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. నారాయణ వెంట ఈ టీ నర్సింహా, సనత్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీం ఖాన్, ఇంతియాజ్‌ఖాన్, మహ్మద్ సైఫ్ ఖాన్, దశరథ్ ఉన్నారు.

# స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి



బస్సు చక్రాల కిందపడి మరణించిన చిన్నారి జవ్లానా (ఫైల్)

**తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త:** నగరంలోని హబ్సిగూడలలో విషాదం చోసుకుంది. సంవత్సరం ఏడునెలల చిన్నారి బస్సుడ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు చక్రాల కిందపడి ప్రాణాలు కోల్పోయింది. తండ్రి చూస్తుండగానే కూతురు బస్సుకిందపడి మృతి చెందడంతో ఆ తండ్రి కన్నీరు మున్నీరుగా విలపించాడు. ఈ సంఘటనతో ద్వార స్థానికంగా విషాదచాయలు అలుముకున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం. కుమారుడిని స్కూల్ బస్సు ఎక్కించే సమయంలో తండ్రితో పాటు చిన్నారి జ్వాలన కూడా బస్సు వద్దకు వెళ్లింది. అయితే అదే సమయంలో బస్సుడ్రైవర్ వాహనం తీయగా బస్సు కింద పాప పడి ప్రమాదవశాత్తు మృతి చెందింది. హబ్సిగూడలోని రవీంద్రనగర్ కాలనీలో మిథున్ అనే వ్యక్తి నివాసముంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలతో ఉంటున్నాడు. కుమారుడు స్థానికంగా ఉండే జాన్సన్ స్కూల్లో చదువుతున్నాడు. రెండో కూతురు జవ్లానా సంవత్సరం ఏడు నెలల వయసు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం ఇంటి సమీపంలోకి వచ్చిన స్కూల్ బస్సులో ఎక్కేంచేందుకు తండ్రి బాబును తీసుకొని వచ్చి డ్రైవర్‌తో మాట్లాడుతున్నాడు. ఆ సమయంలో అమ్మమ్మతో ఉన్న పాప జవ్లానా అకస్మాత్తుగా తండ్రి వద్దకు పరుగెత్తుతూ వచ్చింది. అదే సమయంలో బస్సుడ్రైవర్ గమనించకుండా ముందుకు నడిపించాడు. దాంతో పాప స్కూల్ బస్సు టైర్ల కింద పడిపోయి అక్కడే ప్రాణాలు కోల్పోయింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే పాపచనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# గాంధీఆస్పత్రి వద్ద భారీ వాహనాల అక్రమ పార్కింగ్

- -నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇబ్బందులు
- -వాహనాలకు నోటీసులు అంటించిన ట్రాఫిక్ పోలీసులు



అక్రమంగా పార్క్ చేసిన వాహనాలకు నోటీసులు అంటిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**సికింద్రాబాద్, జనవరి 4 ప్రభాతవార్తః** సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి వద్ద వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలిగించే విధంగా పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గాంధీఆస్పత్రి వద్ద ఫుట్‌పాత్‌లపై అంబులెన్స్‌లతో పాటు జేసీబీల వంటి భారీ వాహనాలను నిలుపుతుండడంతో ఈదారిలో ఇతర వాహనాలు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని వాహనదారులు చిలకలగూడ ట్రాఫిక్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలో చిలకలగూడ ట్రాఫిక్ పోలీసులు కొన్ని రోజుల కిందట చాలా వరకు వాహనాలను తొలగింపజేశారు. దీంతో తాత్కాలింకగా సమస్యల కొతమేరకు పరిష్కారం అయ్యింది. కాని చాలా వరకు నెలల తరబడి భారీ వాహనాలు, అంబెలెన్స్‌లు అక్కడే తిష్టవేస్తుండడంతో వాటి యజమానులకు నోటీసులు అందజేసేందుకు ప్రయత్నించారు. చాలా రోజులుగా దాదాపు 50 నుంచి 60 వాహనాలు ఎక్కడికి కదలకుండా అక్కడే నిలవ చేయడంతో వాటి యజమానులను గుర్తించడం ఇబ్బందికరంగా మారింది. దీంతో గురువారం ఆయా వాహనాలకు నోటీసులు అంటించి హెచ్చరికలు జారీ చేశారు. నిర్ణిత సమయంలో ఇక్కడి వాహనాలను తరలించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహదారులకు, పాదచారులకు ఇబ్బంది కలిగే విధంగా పార్కింగ్ చేయడం తగదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. నోటీసులు అంటించామని, వెంటనే స్పందించని పక్షంలో వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు తొలగించిన వాహనాల వద్ద పాదచారుల కోసం తిరిగి పార్కింగ్ చేయకుండా తాడును అడ్డుగా కట్టామని తెలిపారు. మిగిలిన వాహనాలను కూడా తొలగించిన తరువాత పాదచారులు వినియోగించుకునే ఉర్పాట్లు జరుపుతామని శ్రీనివాస్ తెలిపారు.

# ప్రిన్సిపల్ వైఖరిని నిరసిస్తూ జెఎన్‌టియుసి గేటు వద్ద పీజీ విద్యార్థులు ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 04, ప్రభాతవార్త** కూకట్‌పల్లి జెఎన్‌టియుసి ప్రిన్సిపల్ రూల్స్ అంటూ నియంతగా వ్యవహరిస్తున్నారని లేనిపోని రూల్స్ పెడుతూ విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తు పీజీ విద్యార్థులు గురువారం జెఎన్‌టియు గేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొత్త కొత్త రూల్స్‌ను ప్రవేశపెడుతూ విద్యార్థులను పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెస్ ఫీజు కోసం రిజల్ట్ ఆపడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. జెఎన్‌టియుసి ఆవరణలో ఉన్న హాస్టల్ మెస్సును సక్రమంగా నడపడంలేదన్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నంలో పురుగులు, సీసం పెంకులు లబ్బర్ బ్యాండ్లు దర్శనమిస్తున్నాయని ధ్వజమెత్తారు. విద్యార్థులు ఒకచోట ఉండి మాట్లా డవద్దంటూ కఠినంగా వ్యవహరించి 144 సెక్షన్ విధించడం అమానుష మని వెంటనే జెఎన్‌టియుసిలో 144 సెక్షన్ ఎత్తివేయాలని డిమాం డ్ చేశారు.

# డిప్యూటీ సిఎంను కలిసి విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్లు



భట్టివిక్రమార్కతో అంజయ్య, నాసర్ షరీఫ్, పరమేష్, స్వామి తదితరులు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్‌శాఖ మంత్రి పల్లు బట్టివిక్రమార్కను విద్యుత్‌అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (విఏవోఏటి) మర్యాదపూర్వకంగా కలిసింది. ఈమేరకు గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్ సంస్థలోని పలుఅంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులందరూ కష్టపడి పని చేసి వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవ చేస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాసర్ షరీఫ్, జాయింట్ సెక్రటరీలు వి.పరమేష్, జె.స్వామి, టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ కంపెనీ సెక్రటరీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఒయు లేడీస్ హాస్టల్ ప్రహరీ గోడ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

## -రోడెక్కిన విద్యార్థినులు



ఓ.యూ అధికారుల వనితీరును నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ లేడీస్ హాస్టల్‌కు సరైన రక్షణ కంచెలేకపోవడంతో రాత్రి గుర్తు తెలియని ఆకతాయిలు హాస్టల్లోకి దూకారు. దీంతో విద్యార్థినులు భయాందోళనలకు గురయ్యారు. అమ్మాయిలు కేకలు వేయడంతో సదరు ఆకతాయిలు గోడదూకి పారిపోయారు. వెంటనే సెక్యూరిటీకి, పోలీసులకు వారు సమాచా రం అందించారు. తీవ్ర కలకలం రేపిన ఈ ఘటనను నిరసిస్తూ హాస్టల్లో సెక్యూరిటీ పెంచాలని, ప్రహారి గోడపై ఎవరు రాకుండా ఉండేందుకు ముళ్లకంచెను ఏర్పాటు చేయాలని విద్యార్థినులు రోడ్డుపై భైటాయించారు. మద్నాహ్నాం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు ఆందోళన చేశారు. విరికి మద్దతుగా ఎస్‌ఎఫ్‌ఐ ఓ.యూ కార్యదర్శి రవినాయక్, ఆర్ట్స్ కాలేజ్ కార్యదర్శి శ్రీకాంత్, మన్సూర్, కాంగ్రెస్ నాయకురాలు ఓ.యూ విద్యార్థిని చుక్కలత విశ్వజ పాల్గొన్నారు.

# రూ 99,999లు మాయం చేసిన సైబర్ నేరగాళ్లు

**బేగంపేట జనవరి4, ప్రభాతవార్త**

బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీకి చెందిన ఓ వ్యక్తి కి చెందిన ఎస్ బీ ఐ ఖాతా నుంచి యూపీఐ ద్వారా రూ 99,999నగదు మాయం చేసిన ఘటనపై బేగంపేట పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదైంది. డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎం.మల్లేషం కధనం మేరకు బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీకి చెందిన ప్రయివేటు ఉద్యోగి షేక్ అప్సర్ మొబైల్ కు ఈ నెల 2వ తేదీన మధ్యా హ్నాం ఒక మెసేజ్ వచ్చింది. యూపీఐ ఐడీ 400209234147 ద్వారా రూ99,999 డబ్బు లు విత్ డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో అవాక్కయి న బాధితుడు పోలీ సులకు ఫిర్యాదు చేసాడు. అంతకు ముందు ఎలాంటి మెసేజ్ రాలేద ని, ఆగంతకుల నుంచి కూడా ఎలాంటి ఫోన్ కూడా రాలేదని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యువకుడి ఆత్మహత్య

**దుండిగల్, జనవరి 4 ప్రభాతవార్త:** మానసిక స్థితి సరిగా లేని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ మున్సిపాలిటీ చర్చిగాగిల్లాపూర్ పరిధి సెయింట్‌మేరీస్ ఎన్‌క్లేవ్‌కు చెందిన జియోమాథ్యూస్(38) వ్యాపారం చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. జియోమాథ్యూస్ మానసిక స్థితి సరిగా లేనందుకు నాలుగేళ్ళుగా చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో బుధవారం రాత్రి భోజనం ముగించుకొని తన గదిలోకి వెళ్ళి నిద్రకు ఉపక్రమించాడు. ఉదయం తల్లి వెళ్ళి తలుపుతట్టగా ఎంతకీ తీయపోవడంతో తలుపులు పగులగొట్టి చూడగా మాథ్యూస్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## లారీ ఢీకొని గుర్తు తెలియని మోటార్‌సైక్లిస్ట్ దుర్మరణం

**సరూర్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీశైలం రహదారి ఎర్రకుంటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న గుర్తు తెలియని యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఇన్స్‌పెక్టర్ బి.వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం చాంద్రాయణగుట్ట వైపు నుండి షాహీన్‌నగర్ వైపు గురువారం ఎపి 29 ఆర్ 5054 అనే నెంబర్ గల మోటార్ సైకిల్‌పై వెళ్తున్న గుర్తు తెలియని యువకుడిని ఎర్రకుంటలోని శ్రీశైలం రోడ్డులో ఎదురుగా వచ్చిన లారీ (నెంబర్ ఎపిటి 5487) లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన సదరు యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మహంకాళి పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తు తెలియని మహిళ మృతి

**బేగంపేట జనవరి 4, ప్రభాతవార్త**

మహంకాళీ పోలీస్‌స్టేషన్ పక్కనే ఓ గుర్తు తెలియని మహిళ చనిపోయి పడి ఉన్న సంఘటనపై మహంకాళీ పోలీస్‌స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ నెల మూడవ తేదీన దుర్గం సురేష్ కుమార్, ఎం.శంకర్ కానిస్టేబుల్లు బ్లూ కోల్ట్స్‌లో పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తున్నారు. సుమారు గం 5.30 నిల సమయంలో మహంకాళీ పోలీస్‌స్టేషన్ పక్కనే గుర్తు తెలియని సుమారు 65నుంచి 70సంవత్సరాలు కలిగిన మహిళ అక్కడ పడిపోయి ఉండటాన్ని వారు గుర్తించారు. వెంటనే వారు సమాచారాన్ని మహంకాళీ ఇన్స్‌పెక్టర్ పరుశురాంకు సమాచారం ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. ఆమెను పరిక్షించిన అంబులెన్స్ వైద్య సిబ్బంది అప్పటికే ఆమె మృతి చెందినట్లు ప్రకటించారు. వెంటనే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన మహిళ గురించి ఆ ప్రాంతంలో విచారించగా ఆమె భిక్షాటన చేస్తూ ఈ ప్రాంతంలోనే ఉంటుందని, స్థానికులు చెప్పారన్నారు. మృతురాలి వంటిపైన పసుపు పచ్చ రంగు కలిగిన చీరె ఉందని, తలపైన తెల్లని వెంట్రుకలు ఉన్నాయని, కళ్లు. నోరు మూసుకుని ఉందని, మృతురాలిని గుర్తించిన వారు మహంకాళీ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఇన్స్‌పెక్టర్ కె.పరుశురాం తెలియజేశారు.

## ఉద్యమకారులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**-డిప్యూటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క**



ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసిన తెలంగాణ నిరుద్యోగులు

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకుముందు తెలంగాణ ఉద్యమకారులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఉద్యకారుల సంఘం నేత సలీమ్ ఆధ్వర్యంలో మల్లు భట్టివిక్రమార్కను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మధు, నరేశ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిరుద్యోగులందరికి న్యాయం చేస్తామన్నారు.

## బీసీ, ఎంబీసీ, సంచారజాతుల సంక్షేమానికి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి

**-ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ**

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎంబీసీ, సంచార జాతుల సంక్షేమానికి జనాభా ప్రాతిపదికన 2024-25 సంవత్సరానికిగాను ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ప్రతులను బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. బీసీ, ఎంబీసీలతో పాటు బీసీ కులాల పాలకవర్గాలను నియమించాలని, బీసీ, ఎంబిసి కార్పొరేషన్‌లో వ్యక్తిగ్గత రుణాలతో పాటు బీసీ కులాల ఫెడరేషన్‌లలో వివిధ కుల వృత్తిదారులు ఏర్పాటు చేసుకున్న సొసైటీల ద్వారానే నిధులు మంజూరు చేసే విధంగా సంబంధిత శాఖా అధికారులు పక్కాప్రణిళికతో బడ్జెట్ ప్రతిపాదనలు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఆ వర్గాల ప్రతినిధులు, రాష్ట్ర అధ్యక్షులు, సంబంధిత అధికారులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ, విదనయ, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మామీలను అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రూ.67లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలో రూ.67లక్షల వ్యయంతో మాధవ రావు లేన్, వివి.గిరినగర్ నుంచి ఆర్‌సి.రెడ్డి వైపు వెళ్ళే వీధి, చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్-1, జగదాంబ హాస్పిటల్ పరిధిలో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణపు పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఎలాంటి జాప్యం లేకుండా పనులు వేగవంతం చేయడంతో పాటు నాణ్యతాప్రమాణాలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ అబ్దుల్ సలామ్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి సీనియర్ నేతలు నర్సింగరావు, ఎం.ఉమేశ్, బండారి భరత్, లక్ష్మణ్‌యాదవ్, సాయికుమార్, సాయికృష్ణ, వివి.గిరి బస్తీ నాయకులు పాల్గొన్నారు.

## 'స్వర్ణయుగ స్వరకర్తలకు స్వరాభిషేకం'

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** శోభా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'స్వర్ణయుగ స్వరకర్తలకు స్వరాభిషేకం' కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావవేదికలో జనవరి 8న మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి, వ్యాఖ్యాత్రి శోభారాణి వివరించారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ విజ్ఞాన విశారద ఎస్వీ.రామారావు హాజరవుతారని, తెలుగు చలనచిత్ర రంగంలో పేరు ప్రఖ్యాతలను సంపాదించిన స్వకర్తలకు సంబంధించిన గాన కార్యక్రమాన్ని గాయనీ గాయకులు నిర్వహిస్తారన్నారు.

## 'పోస్ట్‌కార్డ్ కథల పోటీలు'

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** సాహితీకిరణం సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'పోస్ట్‌కార్డ్ కథల పోటీలను నిర్వహించబోతున్నట్లు సంపాదకులు పొత్తూరి సుబ్బారావు వివరించారు. పోటీలలో గెలుపొందిన వారిని గుదిబండి వెంకటరెడిన బముమతులను అందిస్తారని, ఇతర వివరాలకు 9849882783 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చున్నారు. కథ పోస్టుకార్డుపై మాత్రమే రాయాలని, కేవలం పోస్టు ద్వారా మాత్రమే పంపాలని, కథ సామాజిక స్పృహ కలిగిన ఏ అంశంమైనా పర్వాలేదని, ఒక రచయిత ఒక్క కథ మాత్రమే పంపాలని, ఎంపికైన 83 కథలతో ఒక పోస్టుకార్డు కథల సంపుటి ప్రచురించడం జరుగుతుందని, 2024 ఫిబ్రవరి 29లోగా ఎడిటర్ సాహితీకిరణం, 11-13-154, అలకాపురి, రోడ్ నెంబర్ 3, హైదరాబాద్-02కు నేరుగా పంపవచ్చన్నారు. గెలుపొందిన విజేతలకు 2024 ఏప్రిల్ 2న త్యాగరాయ గానసభలో జరిగే కార్యక్రమంలో బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కెపి వివేకానందను గురువారం డిఇ శ్రీనాథ్‌రెడ్డి, ఏడిఇ సత్యనారాయణ, ఏఇ జ్ఞానేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రకాష్ నగర్ పేదలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటాం

**-కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్**

**బేగంపేట జనవరి4,ప్రభాతవార్త**

బేగంపేట ప్రకాష్ నగర్ లో ఎన్నో ఏండ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్న వారిని వారి ఇళ్లు ఖాళీ చేయాలంటూ బెదిరింపులకు గురిచేస్తున్న అరాచక శక్తులను ఏరిపడేస్తాం,అంటూ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఘాటుగా హెచ్చరించారు.బస్తీ వాసులను బెదిరింపులకు గురి చేసిన వారిని ఎట్టి పరిస్థితిల్లో వదిలి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు.గత ప్రభుత్వ హయాంలో రౌడీల రాజ్యం నడిచిందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని,తమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదలకు అన్ని రకాలుగా అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.గురువారం బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ బస్తీని సందర్శించిన బండి రమేష్ స్థానికులతో మాట్లాడారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులు తమ ఇళ్లను కూల్చివేసారని,బాధితులు బండి రమేష్ దృష్టికి తీసుకు వచ్చారు.ప్రజా వాణిలో బాధితులు దానం నాగేందర్ అనుచరుల దౌర్జన్యంపై ఫిర్యాదు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాను బాధితులను కలిసేందుకు వచ్చానని రమేష్ తెలిపారు.పేదల ఇళ్లను కూల్చిన వారు ఎంతటి వారు అయినా సహించేది లేదన్నారు.కబ్జా దారులు రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయినట్లుగా చూపించి రూ40 కోట్ల రూపాయల నష్ట పరిహారం తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఇందులో కొందరు ప్రజా ప్రతినిధుల పాత్ర కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.ఈ విషయంపై ఓ కమిటీ వేసి విచారణ జరిపిస్తామని,కబ్జాదారులను జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.

ప్రకాష్ నగర్ ఎక్స్‌టెన్షన్ వాసులు నీటిబిల్లులు,కరెంటు బిల్లులు చెల్లించారని,ఇలాంటి వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బండి రమేష్ వెంట స్థానిక కాంగ్రెస్ నేతలు రమేష్, హౌసీ టోచర్,నర్సింగరావు, జాన్,దినేష్‌కుమార్, సతీష్‌రెడ్డి,విఠల్‌రెడ్డి,బస్తీ వాసులు పాల్గొన్నారు.

## స్త్రీలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్‌పూలే

**కొంపల్లి, జనవరి 04, ప్రభాతవార్త**




మనువాదానికి వ్యతిరేకంగా నిలిచి స్త్రీలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్‌పూలే అని, గొప్ప సంఘ సంస్కర్త అని కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ కృష్ణ పేర్కొన్నారు. గురువారం కొంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ వసుంధర మాట్లాడుతూ నాడు జ్యోతిబాపులే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఆ విద్యను అందరికి అందించాలనే ఆశయంలో మనువాదానికి వ్యతిరేకంగా స్త్రీల విద్యను ప్రోత్సహిస్తున్న సందర్భంగా అక్కడి బ్రాహ్మణ మనువాదులు ఆమెపై అనేక రకాలుగా దాడి చేసినప్పటికీ భయపడకుండా ధైర్యంగా నిలబడి పోరాడి స్త్రీలకు విద్యను బోధించిన చరిత్ర అని కొనియాడారు. సావిత్రిబాయ్ పూలే నాడు చదువును చెప్పకపోతే, ఇప్పటికీ మహిళలు చదువుకు దూరమే అయ్యేవారని, వారి కృషి వల్ల నేడు మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి పలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా విజయ గణపతి వార్షికోత్సవ వేడుకలు..



**సంజీవరెడ్డి నగర్, జనవరి 04, ప్రభాతవార్త**

సనత్‌నగర్ డివిజన్‌లోని సాలటరీ స్వామి అపార్ట్‌మెంట్‌లో నెలకొన్న విజయ గణపతి మూడవ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు గురువారం శాలటరీ స్వామి అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ వాడకట్టు శ్రీకాంత్ గుప్త, అపార్ట్‌మెంట్ వాసులు అద్భుతంగా కన్నుల పండువగా హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ గణపతికి అపార్ట్‌మెంట్‌లోని దాతలు రాజశేఖర్ గుప్తా, కవిత సిల్వర్‌తో చెవులకు తొడుగుల, ప్రమోద్, భాను సిల్వర్ శఠగోపం, వాటకట్టు శ్రీకాంత్ గుప్తా, వనిత మకర తోరణం, కేశవరావు, పద్మ సిల్వర్ జంధ్యంను చేయించినట్లు శ్రాకాంత్‌గుప్తా తెలిపారు.

## శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో పూజలు



పూజలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

**చార్మినార్,జనవరి 4 ప్రభాతవార్త :**

సీతారాంబాగ్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందిరం కమిటి ప్రతినిధులు చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మందిరం పూజారి,దేవాలయం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిచెందిన హెబ్రోన్‌చర్చ్‌లో ముగిసిన ప్రత్యేక ప్రార్థనలు

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిచెందిన గోల్కొండక్రాస్‌రోడ్స్‌లోని హెబ్రోన్‌చర్చ్‌లో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయని సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి పేర్కొన్నారు. గురువారం హెబ్రోన్ చర్చ్‌లో ఆర్.వీరాచారి మాట్లాడుతూ దైవసేవకులు బ్రదం జోసెఫ్ కురియన్‌తో పాటు, పూణేకు చెందదిన ప్రముఖ దైవసేవకులు బ్రదర్ చౌహాన్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారని వివరించారు. ప్రశాంతవాతావరణంలో ప్రత్యేక ప్రార్థనల్లో వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారని వివరించారు. ప్రశాంతంగా ప్రార్థనలు జరిగేందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## దారుషిఫాలో డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి ఉత్సవాలు




కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,సంఘ సేవకులు టిప్పు సోనీ

**చార్మినార్,జనవరి 4 ప్రభాతవార్త :**

అంధుల అక్షర శిల్పి డాక్టర్.లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి ఉత్సవాలు పాతబస్తీ దారుషిఫా ప్రభుత్వం అంధుల పాఠశాలలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగాయి. పలు పోటీలలో విజయం సాధించిన విజేతలకు చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,కోకరివాడికి చెందిన సంఘ సేవకులు టిప్పు సోనీలు బహు మతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీర్ జులి ్ఫకర్ అలీ మాట్లాడుతూ అంధుల పాఠశాల అభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణీ,బహదూర్‌పుర డిప్యూటీ డిఇఒ ఖాజా ముక్రం, దారుషిఫా అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు మంగ,సీనియర్ జర్నలిస్ట్ విజయానందరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందేలా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో 11వ వార్డు గార్డెన్ సొసైటీలో ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కందాడి జ్యోత్స్నా శివారెడ్డి

## బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**మర్పల్లి జనవరి 4 ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఎర్రగొళ్లరుక్కమ్మ గురువారం మృతి చెందింది అలాగే నర్సపూర్ గ్రామానికి చెందిన బోయిని రాములు మరణిం చాడు అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మెన్ జిల్లా గ్రందాలయ మాజీ చైర్మెన్ సనగారి కొండల్‌రెడ్డి వారి అంత్యక్రి యల కు ఒకరికి 5000వేల రూపాయల చొప్పున 10వేల రూపాయలు పం పగా, ఆయా గ్రామాల యాయకులు మృతుల కుటుంబ సభ్యుల నుపరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## కాచారం పాఠశాలలో తొలిమెట్టు అమలు భేష్

**జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**

**ధారూర్, జనవరి 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాచారం ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు భేషుగ్గా అమలు చేస్తున్నారని జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి కొనియాడారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివాణితో ఫోన్‌లో వీడియో కాల్ మాట్లాడారు. విద్యార్థులకు సులబంగా పాఠాలు అర్థమయ్యేలా వారి నైపుణ్యం పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేయడాన్ని అభినందించారు. వీడియో కాల్ చేసి విద్యార్థులతో సునీతారెడ్డి మా ట్లాడారు. టీఎల్ఎం పద్ధతిలో చెప్పే విద్యాబోధన తమకు పాఠాలు బాగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు సునీతారెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా ర్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. మొదటి రెండు తరగతుల విద్యార్థులు కూడా ఇంగ్లీషు భాషలో మాడ్లాడడంపై సునీతారెడ్డి ముగ్ధురాలయ్యారు. ఈ మేరకు ప్రధానో పాధ్యాయురాలు శివాణిని, ఉపాధ్యాయురాలు అనురాధను ప్రత్యేకంగా అభినందించారు.

## భూగర్భ వంతెనల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తాం: నేషనల్ హైవే అధికారి రజాక్

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాత వార్త:** వరంగల్ జాతీయ రహదారిపై నిర్మించదలిచిన భూగర్భ వంతెన నిర్మాణపనులను త్వరలో ప్రారంభిస్తామని జాతీయ రహదారుల రీజనల్ అధికారి రజాక్ అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, అంకుశా పూర్, అన్నోజిగూడలోని ఎన్‌టీపీసీ చౌరాస్తాల్లో భూగర్భ వంతెన నిర్మాణ పనుల స్థలాలను గురువారం జాతీయ రహదారుల రీజనల్ అధికారితో పాటు పీడీ సుజాత, స్థానిక ఎంపీపీ, రాష్ట్ర బీజేపీ నాయ కుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు సందర్శించారు. భూగర్భ వంతెన నిర్మాణం చేపట్టాల్సిన స్థలాలతో పాటు అవుశాపూర్ వద్ద అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం కాకుండా వదలివేసిన వైనాన్ని అధికారులకు ఎంపీపీ వివరించారు. వర్షాలకు ధ్వంసమైన రోడ్డు విషయమై వివరించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల రీజనల్ అధికారి రజాక్ మా ట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా కొన్ని మార్పులు చేశామని తెలిపారు. భూగర్భ వంతెన నిర్మాణ పనులు సైతం అతి తొందరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, కౌన్సిలర్లు బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎం. పద్మారావు, జాతీయ రహదారుల డిప్యూటీ మేనేజర్ నవకాంత్, ప్రాజెక్టు మేనేజర్ తేజ నిధి, టీఎల్. శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, జీవన్ రెడ్డి, శివనాయక్, సాయిలు పాల్గొన్నారు.

## జన్య పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాత వార్త:** అంకుశాపూర్‌లోని టీఎస్ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో జన్య పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించినట్లు ప్రధానో పాధ్యాయురాలు ఎఆర్. లక్ష్మి తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అంకు శాపూర్‌లోని ప్రిన్సిటన్ కళాశాల భవనంలో నడపబడుతున్న జగద్గి ర్‌గుట్ట ప్రభుత్వ సాంఘీక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు గురు వారం రంగోలి పోటీలు నిర్వహించారు. జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ కార్యక్రమంలో జన్య పౌండేషన్ వారు రంగోలి పోటీలు నిర్వహిం చినట్లు తెలిపారు. సంస్థ అందజేసిన భోధనా, అభ్యాసన పరికర ముల ద్వారా తరగతి గదిలో అభ్యాసనల ద్వారా నేర్చుకున్న సైన్స్, గణిత అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించినట్లు తెలిపారు. రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, యాదయ్య, మిలాన్ పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

**షాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని షాబాద్ మండల నోడల్ అధికారి, సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, కుర్వగూడ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణిమల్లిఖార్జున్‌గౌడ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ఆకృతి ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, కోఆప్టటెడ్ మెంబర్ దాదె మహేష్‌లతో ఆధ్వర్యంలో పాఠశాలకు సరిగ్గా వెళ్లని విద్యార్థుల గురించి గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరక్షరాస్యత నిర్మూలన, విద్యా భివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు తమవంతు పాలు పంచుకోవాలన్నారు. పిల్లలను బడిలో చేర్పిస్తేనే వారికి మంచి భవిష్యత్‌ను చూపిన వారమవుతమన్నారు. బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించి, భావి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులందరిని పాఠశాలకు పంపె బాధ్యత తల్లిదండ్రులపైన ఉందన్నారు.

## మహిళా చైతన్యమూర్తి సావిత్రిభాయ్ పూలే

**- పెండేకంటి లా కళాశాల ప్రిన్సిపాల్ అరవింద**



సావిత్రిభాయ్ పూలే జయంతి కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**

సావిత్రీభాయ్‌పూలే 193వ జయంతి సందర్భంగా చిక్కడపల్లి పెండేకంటి లా కళాశాలలో న్యాయ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ పి.అరవింద మాట్లాడుతూ సావిత్రిభాయ్ పూలే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప మహిళ అని అన్నారు. మహిళా చైతన్యమూర్తి సావిత్రిభాయ్ పూలే అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేషంగా కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు శ్యామ్‌ప్రసాద్, విష్ణు, శోభ, శ్రీవాణి, ఓయు విద్యార్థి నాయకులు, న్యాయ కళాశాల విద్యార్థులు సైదులు, విద్యార్థులు మాడుగుల నర్సింహా, అనీల్‌కుమార్, సాయి, శివ కృష్ణ, రామకృష్ణ, ప్రియదర్శిని, రవిళి, అంబిక తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖ మృతి తీరని లోటు



దివంగత బిజెపి సీనియర్ నాయకులు షణ్ముఖ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**అఫ్జల్‌గంజ్,జనవరి 4ప్రభాతవార్త:**

దివంగత బిజెపి సీనియర్ నాయకులు షణ్ముఖ మరణం తీరని లోటని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త అన్నారు.నగరంలో ఏర్పాటు జరిగిన సంస్మరణ సభ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో కలిసి భజరంగ్‌సేనా ప్రతినిధులు షణ్ముఖ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్లు ఆర్పించారు.ఈకార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి వివేకానందకు శుభాకాంక్షలు తెలియజేసిన జీడిమెట్ల డివిజన్ పాస్టర్లు



**పేట్ బషీరాబాద్, జనవరి 04, ప్రభాతవార్త**

పేట్ బసీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాస్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల డివిజన్‌కు చెందిన పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే కెపి వివేకానందను గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ముచ్చటగా మూడోసారి హాట్రిక్ విజయం సాధించడంతో పాటు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతపదవులు చేపట్టాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎంసీ కో ఆప్షన్ సభ్యులు వాణి, 132 డివిజన్ పాస్టర్ సంఘం అధ్యక్షులు స్మిత్‌బాబు, పాస్టర్లు జాషువా, అబ్రహాం పాల్గొన్నారు.

## ఏసీపీ శ్రీధర్‌కు అభినందలను తెలిపిన చొల్లేటి



కార్ఖాన ఏసీపీ శ్రీధర్‌ను సన్మానిస్తున్న సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, భాస్కర్

**కంటోన్మెంట్,జనవరి 4 ప్రభాతవార్త:**

కార్ఖాన ఏసీపీగా శ్రీధర్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, భాస్కర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నిమ్స్‌లో వైద్యపరీక్షలు చేయించుకున్న త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి



నిమ్స్ వైద్యులతో మాట్లాడుతున్న జస్టిస్ అమర్నాథ్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:**

పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిని గురువారం త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.అమర్నాథ్‌గౌడ్ సందర్శించి ఆసుపత్రిలో సాధారణ వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్యులు సాయిసతీష్, జనరల్ మెడిసిన్ వైద్యులఉ నాగేశ్వర్‌రావు, శెట్టి, పల్మనాలజీ సీనియర్ వైద్యులు పరంజ్యోతిల పర్యవేక్షణలో వైద్యబృందం పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిమ్స్ డైరెక్టర్ బీరప్పను కలిసి నిమ్స్‌లో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు.



తెలంగాణ శాసన సభాపతి ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ నేత డప్పు నవీన్ తదితరులు.

# అంధుల జీవితాలలో వెలుగులు నింపిన బ్రెయిలీ : సీతక్క



లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బలాల, ముత్తినేని వీరయ్య తదితరులు

**మలక్‌పేట, జనవరి 4 ప్రభాతవార్త:** అంధుల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సంక్షేమ కార్యాలయంలో బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధులఆరాధ్యదైవం బ్రెయిలీ అని అంధుల కోసం లిపిని కనుగొని వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మెట్రో రైల్ స్టేషన్ మాదిరిగానే ఆర్టీసి బస్సులలో ప్రయాణించే అంధులకోసం ప్రత్యేక సౌండ్ సిస్టం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దివ్యాంగుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి మేనిఫెస్టోలో రూపొందించిన విధంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ దివ్యాంగులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అనంతరం బ్రెయిలీ ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు, దుప్పట్లు పంపిణీ చేసారు. అదేవిధంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన అంధులను సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వాకటి కరుణ, సంక్షేమ శాఖ ఇంఛార్జి కె.ఆర్.ఎస్.లక్ష్మి, నాయకులు ముత్తినేని వీరయ్య, చెకొలేకార్ శ్రీనివాస్, చౌకి రవికుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్, కిషన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి సీతక్కను సన్మానించిన వీరయ్య...** కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు స్వర్ణయుగమని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ఛైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. బ్రెయిలీ జయంతి వేడుకలను విచ్చేసి మంత్రి సీతక్కకు పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మబంధువు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్‌గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఆశా వర్కర్ల సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలోని ఆశా వర్కర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాన్నారు. ప్రజలకు, రోగులకు మధ్య వారధిగా ఉంటున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వంనుంచి చేయూత అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.సౌందర్యలత, సూపర్‌వైజర్ బోగ ప్రకాష్, గొంగడయ్య, కరుణాదేవి, యాదమ్మ, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, బిఆర్ఎస్ నేతలు పి.జితేందర్‌రెడ్డి, అన్య బాలకృష్ణ, గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీటీ రఘునందన్

**హయత్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌ను గురువారం పరిశీలించిన ఆయన ఆయన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమను తాము ప్రేరేపించుకోవడం ద్వారా అద్భుత ఫలితాలను సాధించవచ్చన్నారు. ఇష్టపడి చదివి ఉత్తమ ప్రతిభను కనబరిచి బెస్ట్‌గా నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం సరఫరాచేస్తున్న సన్న బియ్యం వండడంలో మెలకువలు పాటిస్తే భోజనం నాణ్యత పెరుగుతుందన్నారు. పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర వహించిన ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డిని అభినందించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఉపాధ్యాయురాలు శ్రీలతను ఆరాతీశారు.

## ఇంటింటికి శ్రీరామ అక్షితలు : జంగం శ్వేత



శ్రీరామ మందిర చిత్ర పటాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత

**వనస్థలిపురం, జనవరి 4 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ బృందావన్ కాలనీకి అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ అక్షితలకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, కాలనీవాసులు భక్తి శ్రద్ధతలతో స్వాగతం పలికారు. భజనలు, కీర్తనలు ఆలపిస్తూ అక్షితలను, శ్రీరామ మందిర చిత్ర పటాన్ని కాలనీలో ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, అజయ్ రెడ్డి, ప్రసాద్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ వార్డు కార్యాలయం అంతస్థు ప్రారంభం : మేయర్ గద్వాల విజయలక్ష్మి



చిలుకానగర్ వార్డు కార్యాలయం పైఅంతస్థును ప్రారంభిస్తున్న మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత తదితరులు

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయం మొదటి అంతస్థును గురువారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. వార్డు కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా వార్డు కార్యాలయం పై అంతస్థును ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ నేతలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్ విజయలక్ష్మిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, రాష్ట్ర నాయకులు తాడూరి శ్రీనివాస్, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

## జాన్సన్ గ్రామర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ నాయకులు



జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఉప్పల్, జనవరి 4 ప్రభాతవార్త :** హబ్సిగూడలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రోథోడ్ సంతోష్, టి.అరుణ్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం జాన్సన్ గ్రామర్ స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రెండేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు వారు పేర్కొన్నారు. దీనిని నిరసనగా స్కూల్ ముందు పలువురు విద్యార్థి సంఘాల నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన జువాలానా కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్కూల్ బస్సులకు పిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని, హెవీ లైసెన్స్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.అరుణ్, మనీష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్ల సాయిబాబా పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ ఔదార్యం

**సరూర్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** కొన్ని రోజులనుండి చలి పంజా విసురుతున్న నేపథ్యంలో వీధి కుక్కల పట్ల మీర్‌పేట్ సాయిబాబా పీఠాధిపతి పూజ్య శ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మానవత్వం చాటుకొని ఆదర్శంగా నిలిచారు. చలి తీవ్రత పెరగడంతో మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్ రోడ్ నెంబర్ 5లో బిక్కు బిక్కుమంటూ తిరుగుతున్న పలు వీధి శునకాల కోసం వెచ్చని జనపనార బెడ్లను స్వామీజీ ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి పీఠం పరిసరాల్లో వాటిని వీధి శునకాలకోసం స్వయంగా పరిచారు. ఇదిలా ఉండగా పీఠం స్థాపించిన నాటి నుండి స్వామీజీతో పాటు పీఠంలోని బాబా పరివారమైన మల్లాది విజయశ్రీ, సాయిలలిత్, పద్మ ప్రియాంక, రాధాకృష్ణ తదితరులు వీధి కుక్కలకు ఆహారం అందిస్తూ ఆలనా పాలనా చూస్తుండడం గమనార్హం. ప్రతి సంవత్సరం వీధి కుక్కలకు స్వామీజీ యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌లు వేయిస్తుండడం విశేషం.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షితల పంపిణీ



అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

**తుర్కయంజాల్, జనవరి 4 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ శ్రీరామ్‌నగర్ కాలనీలో అయోధ్య భవ్య రామ మందిరం అక్షింతలు కాలనీలో ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక, కరపత్రము వితరణ చేసారు. హిందువుల ఆరాధ్య దైవమైన అయోధ్యలోని రామచంద్రుని ఆలయం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రజలనుండి విశేష స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్, తూళ్ళ వసంత, మారగొని సునీత, నాయిని సంజీవరెడ్డి, మంగ, విమల, లక్ష్మి,వనజ, లావణ్య, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో చేపడుతున్న నిర్మాణాలను తొలగించాలి : సిపిఎం నాయకులు

**హయత్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం గ్రామం సర్వేనెంబరు 127/1 ప్రభుత్వ భూమిలోని అక్రమ కట్టడాలను తొలగించాలని కోరుతూ సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ కార్యదర్శి ఏర్పుల నర్సింహ ఆధ్వర్యంలో నాయకులు తహశీల్దార్ రవీందర్ దత్తుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా నర్సింహ మాట్లాడుతూ మూడేళ్లుగా సదరు భూమి ఆక్రమణకు గురికాకుండా పోరాటాలు చేసి సర్వేచేయించి హద్దురాళ్లను పాతించడం జరిగిందన్నారు. అధికారులు అందులో ప్రభుత్వ భూమిగా పేర్కొంటు బోర్డును సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బోర్డును తొలగించి అందులో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని వివరించారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మునిందర్‌రెడ్డి, సర్వయ్య, మల్లయ్య, ఖాజా, సుధాకర్ ఉన్నారు.

## ప్రభుత్వం కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలి : సబితారెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ పాలనలో సిఎం కెసిఆర్ పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ. లక్ష నూట పదహార్ల చెక్కులు ఇచ్చి సాయం చేసిన విధంగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ పథకాన్ని కొనసాగిస్తూనే ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా తులం బంగారంతో కలిపివ్వాలని మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి కోరారు. మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం బాలాపూర్ మండల తహసీల్దార్ మాధవీరెడ్డి ఆధ్వర్యంలో ఆయా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పేదకుటుంబాల్లో ఆడ పిల్లల వివాహాలకు నగదు సాయం చేసి అండగా నిలిచారని గుర్తు చేశారు. అయితే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన హామీ ప్రకారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు తులం బంగారం కలిపివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో మీర్‌పేట్, బడంగ్‌పేట్, జల్‌పల్లి కమీషనర్లు వాణిరెడ్డి, సుమన్‌రావు, వసంత, మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్లు తీగల విక్రంరెడ్డి, ఇబ్రాం శేఖర్, మునిస్పల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ ఛైర్‌పర్సన్ ఫర్హానాజ్, పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో-ఆప ్షన్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంధుల అక్షర ప్రధాత సర్ లూయిస్ బ్రెయిలీ : కార్పొరేటర్ కొత్తకాపు అరుణ



బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

**సైదాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి సందర్భంగా సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి గురువారం ప్రభుత్వ బాలికల అంధుల వసతిగృహంలో జరిగిన కార్యక్రమంలో బ్రెయిలీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధులకు అక్షర ప్రధాతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అస్రా, శ్రీరాములు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన : జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మదుసూధన్ రావు



శంకుస్థాపన పనులు ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ జడ్జి మదుసూధన్‌రావు

**నేరెడ్‌మెట్, జనవరి 4 ప్రభాతవార్త:** మల్కాజిగిరి జిల్లా కోర్టు శంకుస్థాపన పనులను గురువారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మదుసూధన్‌రావు ప్రారంభించారు. 5 ఎకరాల స్థలంలో రూ. 90కోట్ల వ్యయంతో 2లక్షల 62 చదరపు అడుగులతో కోర్టు బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. 18నెలల సమయంలో కోర్టు నిర్మాణ పనులను పూర్తి కావచ్చన్నారు. ఈ కార్యామకంలో అడిషనల్ జిల్లా జడ్జి రఘునాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజ, మొదటి జూనియర్ జడ్జి అరుణ్ తేజ్, మూడవ జూనియర్ జడ్జి చిరాగ్ మెహతా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, సెక్రటరీ రాజు యాదవ్, ఉపాధ్యక్షులు కిరీట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షితల పంపిణీ : కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని పలుకాలనిలలో ఇంటింటికి తిరిగి అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్నామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమం గురువారం పలు కాలనీలలో పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల వితరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈనెల 22న జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టలో ప్రత్యక్షంగా పాల్గొన లేకున్నా సాయంత్రం ప్రతీ ఇంట్లో దీపాలు వెలిగించి ఊరువాడల్లో ఆధ్యాత్మిక శోభను తీసుకురావాలని కోరారు. శతాబ్దాల రామమందిర నిర్మాణకార్యంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, అనంతచారీ, జ్యోతి, ప్రసాద్‌యాదవ్, ఐలేష్‌యాదవ్, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిఅన్నారంలో అక్షింతలు, కరపత్రాల పంపిణీ



అక్షింతలు కరపత్రాలు పంపిణీ చేస్తున్న నరసింహగుప్తా

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం డివిజన్ దిల్‌సుఖ్‌గర్‌లోని మధురపురికాలనీ, శాంతినగర్ కాలనిలోలో ప్రతీఇంటికీ అయోధ్య శ్రీరామ ప్రాణప్రతిష్ఠ అక్షింతలు, రాములవారి ఫోటో, కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్టాపనకు సంబంధించిన అక్షతలు పంపిణీ చేయడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్రమైన రామకార్యంలో అందరు పాల్గొనాలని, పాల్గొనదలచినవారు చెప్పులు లేకుండా సంప్రదాయ దుస్తులు దరించి రాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సహ సంయోజక్ కీర్తిగారి అనంతచారి, శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి దేవాలయం చైర్మన్ ఊర నర్సింహాగుప్తా, కాలనీ నాయకులు సన్నీయాదవ్, సత్యనారాయణ, కళ్లెం మధుసూదన్‌రెడ్డి, పాఠక్, చందు, బిక్షపతి, జ్ఞానేశ్వర్, అరూప్, కృష్ణా, మహేష్, సిద్దు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి సాగర్ రింగ్ రోడ్డు నూతన ఫ్లై ఓవర్ : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఫ్లై ఓవర్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**సైదాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** సాగర్ రింగు రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్‌బినగర్ చౌరస్తాను సిగ్నల్ ఫ్రీ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తి కావడం జరిగిందన్నారు. అలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవల్ నూతన స్కై ఫ్లై ఓవర్ పనులు తుది దశకు చేరుకోవడం జరిగిందని, సంక్రాంతివరకు పనులు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్లపై ట్రాఫిక్ లేని కరోనా సమయంలో కఠినమైన నిర్ణయాలు తీసుకుని, అందరిని ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గజ్జెల మధుసూధన్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, మధుసాగర్, మహేష్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు హర్షిస్తున్నారు : యెల్మేటి అమరేందర్‌రెడ్డి



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసిన యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును ప్రజలు హర్షిస్తున్నారని టిపిసిసికార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులవుతున్న నేపథ్యంలో గురువారం ఆయన రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ, కుటుంబ పాలన నుండి రాష్ట్రం విముక్తి పొందినట్లుగా ఉందని అందరూ భావిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ కూర్పుపై కూడా ప్రజల్లో సానుకూలత ఉందన్నారు. ప్రభుత్వశాఖల్లో, అధికారుల్లో మంచి మార్పు వచ్చినట్లు ప్రజలు భావిస్తున్నారని ఆయన వివరించారు. పాలనాపరంగా ప్రభుత ్వం తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ప్రజలు హర్షిస్తున్నారని అమరేందర్‌రెడ్డి తెలిపారు.

## ధర్మపురికాలనీ ఆలయ క్యాలెండర్ అవిష్కరణ



క్యాలెండర్ అవిష్కరిస్తున్న మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త :** ఉప్పల్ ధర్మపురికాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం కమిటి ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గత 25 సంవత్సరాలుగా ఆలయంలో భక్తులకు వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో ఎక్కడా లేని విధంగా ధర్మపురికాలనీలో సాయిబాబా ఆలయం నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాడూరి శ్రీనివాస్, రాగిడి లక్ష్మారెడ్డి,గొల్లూరి అంజయ్య, గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, కొండల్‌రెడ్డి, కె.జగన్, పిట్టల నరేష్, ఆలయ కమిటి అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కార్యదర్శి మాణిక్ ప్రభు, ప్రకాష్, శ్రీనివాస్, అనూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ప్రవీణ్‌కుమార్



కెటిఆర్‌ను సన్మానిస్తున్న వంజరి ప్రవీణ్‌కుమార్

**మలక్‌పేట, జనవరి 4 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంజరి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిచేసారని, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఘనంగా మాజీ మంత్రి కెటిఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలి : కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల విషయంలో అధికారులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌లోని మధురపురి కాలనీలో రూ.8లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను గురువారం కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాలనీ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సరిత, రజిత, శ్రీకాంత్, వర్క్ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాదయ్యగుప్తా, గిరిబాబు, సుధాకర్, సత్యనారాయణ, జ్యోతి, ప్రసాద్‌యాదవ్, బాబు, రాజేష్, తోట శ్రీనివాస్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.